

# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 188 | పేజీలు : 8 | వెల : రూ.2/- సోమవారం 03 ఆగస్టు 2026 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# 4 ఏపీ, ఆస్ట్రేలియా మధ్య ఒప్పందాలు

**ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు**

**విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు**

**లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు**



**అమరావతి మన జనప్రగతి ఆగస్టు 02:** ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.

**1. ఐఐటీ తిరుపతిలో సోలార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

మొదటి ఒప్పందం ప్రకారం, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని మిగతా 2లో.

## వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం


### .. యువతకు ప్రధాని మోదీ పిలుపు

**వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం**


**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు**

**దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని**



**ఢిల్లీ మన జనప్రగతి ఆగస్టు 02:** దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు. మిగతా 2లో.



## యుద్ధానికి బ్రేక్..

**ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్**

**ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ప్రకటించిన ట్రంప్**

**ఇరాన్, పశ్చిమాసియా దేశాల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయమన్న అధ్యక్షుడు**

**హార్మూజ్ జలసంధిని తెరవాలనేది ఒప్పందంలో కీలక షరతు**

**ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని వెల్లడి**

**అమెరికా దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొడతామని ఇరాన్ హెచ్చరిక**

**ఢిల్లీ మన జనప్రగతి ఆగస్టు 02:** ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి మిగతా 2లో.

# రాష్ట్రాలకు ఫండింగ్


### ఏపీకి 4,597, తెలంగాణకు 2,370 కోట్లు

**ముందే పన్నుల వాటా నిధులు.. కేంద్రం సర్ప్రైజ్**

**అడగకుండానే లక్ష కోట్లకు పైగా విడుదల**

**ఉత్తరాదికి పెద్దమొత్తంలో దక్కిన నిధులవాటా**

**అత్యధికంగా యూపీకి 19,208, బీహారు 10,845 కోట్లు**




**ఢిల్లీ మన జనప్రగతి ఆగస్టు 02:** రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని సర్ప్రైజ్ ఇచ్చింది. అభివృద్ధి పనుల వేగాన్ని పెంచడమేలక్ష్యంగా భారీ ఆర్థిక సాయాన్ని అందించింది. మామూలుగా ప్రతినెల ఇచ్చే పన్నుల వాటాతోసంబంధం లేకుండా, ఒకేసారి ఏకంగా 71,09,019 కోట్లను అడ్వాన్స్ వాయిదా రూపంలో రాష్ట్రాల ఖజానాలోకి జమ చేసింది. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్ర పన్నుల వాటా నిధులురాష్ట్రాలకు అందుతాయి. అయితే, ఈసారి ఆగస్టు 10న ఇచ్చే రెగ్యులర్ నిధులకు అదనంగా, పదిరోజుల ముందే ఈ భారీ అడ్వాన్సును కేంద్రం రిలీజ్ చేసింది. రాష్ట్రాల్లో మిగతా 2లో.

## వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్..

**ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**టీడీపీ కార్యకర్త ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణలు**

**ఎమ్మెల్యేతో పాటు మరో 14 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు**

**ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట నిందితుల హాజరు**

**అక్రమ అరెస్ట్ అంటూ వైసీపీ ఆరోపణ.. ఖండించిన ప్రభుత్వం**



2లో.



2లో.

## దేశంలో రుతుపవనాల వింత పోకడ..

**ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!**

**దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు**

**జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు**

**పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం**

**ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ**

**ఆగస్టు 3 నుంచి ఉత్తర భారతంలో వర్షాలు మెరుగుపడే అవకాశం**

## తక్కువ ధరకే బియ్యం..

**సామాన్యులకు ఊరటనిస్తూ ప్రభుత్వ బియ్యం అమ్మకాలు**

**విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**రైతు బజార్లు, మిల్లుల్లో కేజీ రూ. 50, రూ. 52కే బియ్యం**

**త్వరలో కందిపప్పు, పామాయిల్ కూడా తక్కువ ధరకే**

2లో.





2లో.

## లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

**మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు**

**సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్**

**ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ**

**ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క**

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

**మొదటిపేజీ తరువాయి**

నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు.యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు.

ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# యుద్ధానికి బ్రేక్..

**మొదటిపేజీ తరువాయి**

సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హర్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు.గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

## మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

**హైదరాబాద్ మన జనప్రగతి 02:**



సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాష్ట్రాలకు ఫండింగ్

**మొదటిపేజీ తరువాయి**

మౌలిక సదుపాయాల కల్పన,రోడ్లు, ప్రాజెక్టులు వంటి 'క్యాపిటల్ ఎక్స్ పెండిచర్' పనులను వేగవంతం చేయడానికే ఈ ముందస్తుపంపిణీ చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. చేతిలో సరిపడా నిధులు ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి పనుల్లో మరింత అగ్రెసివ్గా ముందుకెళ్తాయని కేంద్రం భావిస్తోంది.

**యూపీకి అత్యధిక నిధులు!**

కేంద్రం విడుదల చేసిన మొత్తంలో జనాభా, ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం అత్యధిక లబ్ధి పొందిన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. యూపీకి అత్యధికంగా 3 19,208 కోట్లు దక్కాయి. ఆ తర్వాత స్థానాల్లో బిహార్కు 10,845 కోట్లు, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి 78,010 కోట్లు కేటాయించారు. అలాగే పశ్చిమ బెంగాల్ కు 37,866 కోట్లు, మహారాష్ట్రకు 37,022 కోట్లు లభించాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు..

దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర నిధుల కేటాయింపు భారీగానే జరిగింది. ఆంధ్రప్రదేశ్కు 4,597 కోట్లు దక్కగా, తెలంగాణ రాష్ట్రానికి 2,370 కోట్లు కేటాయించారు. కర్ణాటకకు 4,504 కోట్లు, తమిళనాడుకు 4,466 కోట్లు అందాయి. రాజస్థాన్ ఖాతాలో 76,460 కోట్లు, ఒడిశాకు 4,819 కోట్లు జమయ్యాయి. చిన్న రాష్ట్రాల విషయానికొస్తే సిక్కింకు 7365 కోట్లు, గోవాకు 398 కోట్లు, నాగాలాండ్కు 3524 కోట్లు కేటాయించారు.

**ఏమిటీ ట్యాక్స్ డెవల్యూషన్ ?**

దేశంలో కేంద్ర ప్రభుత్వం సేకరించే వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక నిర్దిష్ట శాతాన్ని రాష్ట్రాలకు పంచాల్సి ఉంటుంది. దీనినే ఆర్థిక భాషలో 'ట్యాక్స్ డెవల్యూషన్' అంటారు. ఫైనాన్స్ కమీషన్ నిర్దేశించిన ఫార్ములా ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎంత ఇవ్వాలో లెక్కిస్తారు. రాష్ట్రాలు తమ సొంత బడ్జెట్ నిర్వహణకు, ప్రజారోగ్య, సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేయడానికి ఈ నిధులే ప్రాణాధారం. కాగా, ఆగస్టు 10న యథావిధిగా ఇచ్చే క్రమబద్ధమైన నెలవారీ పన్నుల వాటాను కేంద్రం వేరేగా విడుదల చేయనుంది. ఒకే నెలలో రెండుసార్లు నిధులు అందుతుండటంతో రాష్ట్రాల ఆర్థిక ఇబ్బందులు చాలావరకు తొలగిపోనున్నాయి.

# తక్కువ ధరకే బియ్యం..

## విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ మన జనప్రగతి ఆగస్టు 02:**




రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పిస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించేందుకు, తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీ బియ్యం విక్రయాలను ఆదివారం ప్రారంభించింది. విజయవాడలోని ఏపీఐఐసీ రైతు బజార్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, ప్రజలకు స్వయంగా బియ్యాన్ని అందజేశారు. ఈ పథకం కింద బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ. 52కు, బీపీటీ రా రైస్‌ను కిలో రూ. 50కే విక్రయిస్తున్నారు. ఆధార్ కార్డు చూపించి ఒక వ్యక్తి 10 కిలోల వరకు బియ్యం కొనుగోలు చేయవచ్చు. బహిరంగ మార్కెట్‌లో రూ. 60 నుంచి రూ. 65 వరకు పలుకుతున్న ఈ రకం బియ్యాన్ని ప్రభుత్వం తక్కువ ధరకే అందుబాటులోకి తేవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "ప్రజలకు కష్టం రాకముందే వారిని ఆదుకునే ప్రభుత్వం మాది. మార్కెట్‌లో బియ్యం ధరలను సమీక్షించి, సామాన్యుడిపై భారం పడకుండా తక్కువ ధరకే బియ్యం అందించాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తికి రైస్ మిల్లర్లు సానుకూలంగా స్పందించి సహకరించడం అభినందనీయం" అని తెలిపారు. భవిష్యత్తులో కందిపప్పు, పామాయిల్‌ను కూడా తక్కువ ధరలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ నూపుర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జనసేన నేత అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

**మొదటిపేజీ తరువాయి**

యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం. ఈ సెంటర్‌లో అధునాతన సోలార్ పీవీ తయారీ, ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతాయి. సోలార్ సెల్ ఫిజిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్, వాఫరింగ్ టెక్నాలజీస్ వంటి అంశాలపై కరిక్యులమ్, శిక్షణా కార్యక్రమాలను ఖచ్చితంగా రూపొందించి సహకారం అందిస్తుంది.

**2. సమ్మిళిత విద్య బలోపేతం కోసం** రెండో ఒప్పందం సమ్మిళిత విద్యపై దృష్టి సారించింది. యూఎన్ఎస్‌డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా వనరులను రూపొందిస్తారు. **3. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై పైలట్ ప్రాజెక్ట్** మూడో ఒప్పందంలో భాగంగా ఏపీ ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి రాష్ట్రంలోని ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణే దీని లక్ష్యం. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సలహాలు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్టును ఉచితంగా అమలు చేయనున్నారు.

**4. నైపుణ్యాభివృద్ధికి డీఎల్ఎస్‌తో భాగస్వామ్యం**

నాలుగో ఒప్పందం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ ) మధ్య కుదిరింది. వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ఇరు సంస్థలు కలిసి పనిచేస్తాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం దీని ప్రధాన లక్ష్యం.ఈ ఒప్పందాలకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. ఏపీలో ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశంలో రుతుపవనాలవింత పోకడ..

## ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!

**హైదరాబాద్ మన జనప్రగతి ఆగస్టు 02:**

దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్శాట్-3డీఎస్ ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా కళ్లకు కడుతున్నాయి.వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా-సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది.ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారతదేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40-100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

# వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్..

**ఆలూరు మన జనప్రగతి ఆగస్టు 02:**

కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. టీడీపీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై అధికార వైసీపీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే బి. విరూపాక్షిని, ఆయన కుమారుడు చంద్రశేఖర్‌ను పోలీసులు శనివారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరో 13 మందిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారందరినీ ఆదివారం ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరుపరిచారు.

## అసలేం జరిగింది?

చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాడులు, దౌర్జన్యాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. టీడీపీ కార్యకర్త శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే విరూపాక్షితో సహా మొత్తం 15 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలీసుల కథనం ప్రకారం..

వైసీపీ నేత గిరి, టీడీపీ నేతలైన గురునాథ్, శివ, నాగరాజు మధ్య మొదలైన వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. గిరి ఫోన్ చేయడంతో ఎమ్మెల్యే విరూపాక్షి సుమారు 10 కార్ల కాన్వాయ్‌తో గ్రామానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలోనే ఆయన అనుచరులు టీడీపీ నేత నాగరాజు ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన మహిళ సుచిత్రపై కూడా చేయి చేసుకున్నారని, మరో నేత కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారని పోలీసులు తెలిపారు. దళిత వ్యక్తి ఇంటిపై దాడి చేసి, ఆయన భార్యపై చేయి చేసుకున్న ఘటన కావడంతోనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు వివరించారు.


## అక్రమ అరెస్ట్ అంటున్న వైసీపీ

అయితే, ఈ అరెస్టును వైసీపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇది కక్షపూరితమైన, అక్రమ అరెస్ట్ అని ఆరోపించారు. తమ పార్టీ నేత గిరి ఇంటిపై టీడీపీ నాయకులే మొదట దాడికి ప్రయత్నించగా, ఎమ్మెల్యే విరూపాక్షి అక్కడికి విచారణకు వెళ్లారని తెలిపారు. ఆ సమయంలో టీడీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములకు గాయాలయ్యాయని చెప్పారు. తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, అర్ధరాత్రి ఎమ్మెల్యేను, ఆయన కుమారుడిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఇంటిలోని సీసీటీవీ హార్డ్ డిస్క్‌లను కూడా పోలీసులు తీసుకెళ్లారని వారు పేర్కొన్నారు.

## ఫ్యాక్ట్ చెక్ తో బదులిచ్చిన ఏపీ ప్రభుత్వం

ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అక్రమ అరెస్టు అంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యం అని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేసింది. "ఎస్సీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ఇంటిపై దాడి చేసి అతని భార్య పై దౌర్జన్యం చేసి ఆమె వస్త్రాలు చించిన కేసులో ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. వాస్తవం ఏమిటంటే.. ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో ఒక పార్టీ నాయకుడు గిరి (యాదవ్), మరొక పార్టీ నాయకులైన గురునాథ్ (యాదవ్), శివ, నాగరాజు (ఎస్సీ మాదిగ) లను అసభ్య పదజాలంతో మాట్లాడారు. ఎందుకు అలా మాట్లాడావని నాగరాజు ప్రశ్నించినందుకు గిరి ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేయగా, ఆయన తన అనుచరులతో కలిసి సుమారు 10 కార్లలో అక్కడకు చేరుకున్నారు. వారు నాగరాజు ఇంటిలోకి దౌర్జన్యంగా చొరబడి, ఎమ్మెల్యే సమక్షంలోనే ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాగరాజు భార్య సుచిత్రపై చేయిచేసుకుని ఆమె నైటీని చింపేశారు. అలాగే వారిని వారించబోయిన రాజశేఖర్, నాగరాజు అన్నపై కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకుని పరామర్శించడానికి వచ్చిన స్థానిక నాయకుడు కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. జరిగింది ఇది కాగా అక్రమంగా పోలీసులు అరెస్టు చేసినట్లు ప్రచారం చేయడం సబబు కాదు" అని ఏపీ ఫ్యాక్ట్ చెక్ వివరించింది.కాగా, ఈ అరెస్టులతో ఆలూరు నియోజకవర్గంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?: జగన్



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.

మనజనప్రగతి

03- 08 - 2026

# సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

- పాలిసెట్ పరీక్షకు హాజరుకాని విద్యార్థులకు అవకాశం
- పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్




**సింహాద్రిపురం మన జనప్రగతి ఆగస్టు 02:** ప్రభుత్వ పాలిటెక్నిక్,సింహాద్రిపురం (వైయస్ఆర్ జిల్లా) లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు 05-08-2026(బుధవారం) నిర్వహించబడుతున్నాయని ముఖ్యం గా పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ పాలిసెట్ -2026 రాసిన విద్యార్థులతో పాటు,ఏ కారణం చేతనైనా ఆ పరీక్షకు హాజరుకాని విద్యార్థులు సైతం ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా నేరుగా ప్రవేశం పొందవచ్చు అని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్ తెలిపారు.సీఎస్ఈ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)ఈసిఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్)ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్)సిఈ (సివిల్ ఇంజనీరింగ్)ఎంఈ (మెకానికల్ ఇంజనీరింగ్)కోర్సులకు ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ విద్యార్హత ధృవపత్రాలతో పాటు నేరుగా కళాశాలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్ తెలిపారు.విద్యార్థుల సౌలభ్యం కోసం అడ్మిషన్ ప్రక్రియ ఉదయం నుంచే ప్రారంభించబడుతుందని దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కొరకు కళాశాల ప్రాంగణంలోనే హాస్టల్ వసతి అందుబాటులో ఉందన్నారు.మరిన్ని వివరాల కోసం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు నేరుగా కళాశాలను సంప్రదించవచ్చున్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు పోలీసులు కౌన్సిలింగ్




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 02:**-కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆదివారం స్టేషన్ల కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్‌కు డిస్ట్రిక్ట్ 316-జె లో ఉన్నత పదవులు



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 02:-** గుత్తిలో జరిగిన 9 వ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ప్రమాణస్వీకార మహోత్సవంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులలో గవర్నర్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా లయన్ పి.ఎస్.హరనాథ రెడ్డి, జోన్ చైర్మన్ గా లయన్ పి.శివారెడ్డి,డిస్ట్రిక్ట్ చైర్మన్ లుగా లయన్ యం.అశోక్ రెడ్డి,లయన్ డా.శ్యాంసుందర్ రెడ్డి,లయన్ షేక్ మహమ్మద్ లకు పదవులు ఇస్తూ జిల్లాలో విస్తృత సేవ చేయాలని జిల్లా గవర్నర్ పి.ఎం.జె.ఎఫ్ లయన్ వీరుపాక్ష రెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్స్ ,మల్టిపుల్ లీడర్స్ పి.ఎం.జె.ఎఫ్ లయన్ సుధాకర్ రెడ్డి, పి.ఎం.జె.ఎఫ్లయన్ ఉపేంద్ర, అధ్యక్షులు లయన్ యస్.రామాంజనేయ రెడ్డి,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,లయన్ మురళి పాల్గొన్నారు.

# కాకినాడలో ఏడేళ్లు విధుల నిర్వహణలో సంతృప్తి: విశ్రాంత ఎస్ఇ ప్రసాద్




**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 02:**-కాకినాడ జిల్లాలో విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ (ఎస్ఇ)గా విధులు నిర్వహించడం ఎంతో సంతృప్తి కలిగిందని విద్యుత్ శాఖ ఎస్ఇగా పనిచేసిన గొర్ల ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ప్రసాద్ పదవి విరమణ సభను ఆ శాఖ ఉద్యోగులు జి కన్వెన్షన్లో నిర్వహించి అతనిపై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న డిఇలు, ఎఇలు, లైన్మెన్లు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ గురించి విశ్రాంత అధికారులు, విధుల్లో ఉన్న అధికారులు చేసిన పనులను వివరించారు. ప్రసాద్ మాట్లాడుతూ 2015లో కాకినాడకు బదిలీ అయ్యానని తిరిగి వెళ్ళిపోదాం అనుకున్నా ఇక్కడ వారు చూపించే ప్రేమ అభిమానం తనను తిరిగి వెళ్ళనీయ లేదన్నారు. సిబ్బంది సహకారం జిల్లాలో అందరి కలెక్టర్ల వద్ద పనిచేసి గౌరవం సంపాదించుకున్నట్లు చెప్పారు. అనంతరం ప్రసాద్, సుధారాణి దంపతులను పూలమాలతో సన్మానించారు. ప్రసాద్ కుటుంబ సభ్యులు సుదూర ప్రాంతాల నుంచి వారి మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఇఇ ఎన్ ఉదయ్ భాస్కర్, కె రాంబాబు, రాంజీ నాయుడు, సత్యనారాయణ రెడ్డి, రామ్మోహన్రావు, గోపాలకృష్ణ, సాయి ప్రీతం, ప్రసాద్, రవికుమార్, శ్రీనివాస్, వీరభద్రరావు, ప్రభాకర్, మోహన్, ఆదినారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బళ్లారి రాఘవ జయంతి వేడుకలు

నాటక రంగానికి బళ్లారి రాఘవ సేవలు స్ఫూర్తిదాయకం

కళను సామాజిక చైతన్యానికి సాధనంగా మలిచిన మహనీయుడు

జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 02:**-తెలుగు నాటక రంగ పితామహుడు, మహానటుడు బళ్లారి రాఘవ జయంతి వేడుకలను ఆదివారం కర్నూలు కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూర్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ, బళ్లారి రాఘవ కళను సామాజిక చైతన్యానికి సాధనంగా మలిచిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. మహిళలు, యువత కళారంగంలో ముందుకు సాగేందుకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలుగు భాష, సాహిత్యంతో పాటు సాంస్కృతిక విలువలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.లలిత కళా సమితి సాంస్కృతిక సంఘం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ, బళ్లారి రాఘవ తెలుగు సంస్కృతికి జీవం పోసిన మహానుభావుడని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటక కళను ప్రోత్సహించడం ద్వారా యువతలో సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కనుసుకర కరణ్ మాట్లాడుతూ, బళ్లారి రాఘవ వంటి మహానటుల సేవలను స్మరించుకోవడం ద్వారా నేటి తరం కళాకారులకు దిశానిర్దేశం లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, యువతలో కళలు, సంస్కృతి, భాష, సాహిత్యంపై ఆసక్తి పెంపొందించడం శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతిభావంతులైన యువ కళాకారులను గుర్తించి వారికి తగిన వేదికలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.బళ్లారి రాఘవ సేవలు తెలుగు నాటక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వక్తలు పేర్కొన్నారు. కళ సమాజంలో విలువలు, నైతికత, దేశభక్తి, మానవతా దృక్పథాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని తెలిపారు. యువత తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పత్తి ఓబులయ్య, డాక్టర్ వేణుగోపాల్, జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖల అధికారులు, సినీ, రంగస్థల కళాకారులు, సాహితీవేత్తలు, విద్యార్థులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ రైటర్లకు సామాజిక భద్రత కల్పించాలి

- ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి:ఎన్. కృష్ణయ్య




**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 02:**-డాక్యుమెంట్ రైటర్లకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించి, వారి సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో దస్తావేజు లేఖరుల సమావేశం నిర్వహించారు.ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు నెట్టికంటి అయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎన్. కృష్ణయ్య, సీపీఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి హెచ్. రంగన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, రిజిస్ట్రేషన్ వ్యవస్థకు మధ్య డాక్యుమెంట్ రైటర్లు వారధిలా పనిచేస్తున్నప్పటికీ, వారికి సరైన గుర్తింపు, ఆదాయ భద్రత లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నిత్యావసరాల ధరలు పెరిగినా దశాబ్దాలుగా లేఖన రుసుములు పెంచకపోవడంతో కుటుంబాల పోషణ కష్టంగా మారిందన్నారు.డాక్యుమెంట్ రైటర్లకు ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్య, ప్రమాద బీమా, పింఛను సౌకర్యాలు కల్పించాలని కోరారు. అధికారిక గుర్తింపు కార్డులు, లైసెన్సులు మంజూరు చేసి, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాలపై ఉచిత సాంకేతిక శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, ఆరోగ్య రక్షణ, బీమా, పింఛను సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రతి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద లేఖరులు పనిచేసేందుకు ప్రత్యేక గదులు లేదా షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు.జీవో నంబర్ 396ను రద్దు చేసి, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఉపసంహరించుకోవడంతో పాటు డాక్యుమెంట్ రైటర్ల ఉపాధిని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **నూతన కమిటీ ఎన్నిక** అనంతరం దస్తావేజు లేఖరుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎన్. కృష్ణ, అధ్యక్షుడిగా బి. నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా వి. రవి, సాయి ప్రతాప్ నాయుడు, కార్యదర్శిగా ఆరోగ్యస్వామి, సహాయ కార్యదర్శులుగా వై. సుధాకర్, ఎస్. సుధాకర్, కోశాధికారిగా బి. రాజులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బి. మాదన్న, గుండు భాష, హనుమేష్ నాయక్, అల్తాఫ్, నాగేంద్ర, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 బెస్ట్ రోటరీ క్లబ్ అవార్డు సాధించిన ప్రొద్దుటూరు రోటరీ క్లబ్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 02:-** రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 పరిధిలో 202526 సంవత్సరానికి "బెస్ట్ రోటరీ క్లబ్"గా ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకుంది. గోవాలోని జూరీ వైట్ సాండ్స్ రిసార్ట్స్ సభా భవనంలో శనివారం నిర్వహించిన రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 అవార్డుల ప్రధానోత్సవంలో అప్పటి డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.కే. రవీంద్ర ఆధ్వర్యంలో ఈ అవార్డులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథులుగా ప్రస్తుత డిస్ట్రిక్ట్ గవర్నర్ కేశవరెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3170 గవర్నర్ డా. లెన్ని డీ'కోస్టా, ఐపీడీజీ ఎం.కే. రవీంద్ర పాల్గొని అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా 202526 ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు గజ్జల వెంకటేశ్వర రెడ్డికి బెస్ట్ రోటరీ క్లబ్ అవార్డుతో పాటు నేషన్ బిల్డర్ అవార్డు, పబ్లిక్ ఇమేజ్ అవార్డు, కమ్యూనిటీ సర్వీస్ అవార్డు, ఎడ్యుకేషన్ అండ్ స్టూడెంట్ వెల్ఫేర్ అవార్డు, న్యూ రోటరాక్ట్ క్లబ్ ఫార్మేషన్ అవార్డులను ప్రదానం చేశారు.అవార్డుల ప్రదానోత్సవంలో మాట్లాడిన రోటరీ నాయకులు, రోటరీ 7 ఏరియాస్ ఆఫ్ ఫోకస్కు అనుగుణంగా సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం, రోటరీ సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సంస్థ ప్రతిష్ఠను పెంపొందించడంలో విశేష కృషి చేసిన మాజీ అధ్యక్షుడు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి షేక్ బాబా, ఖజాంచి దొంతు బాలాజీ, క్లబ్ సభ్యులు మరియు రోటరీ ఐ హాస్పిటల్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లేడీ వేద రవీంద్ర, డీజీఈ జోషి, డీజీఎన్ ఎం.కే. మాధవరెడ్డి, చిన్నపరెడ్డి, ఐఏజీ కె.వి. మురళీధర్ రెడ్డి, పి. నాగేశ్వర రెడ్డి, పి.ఎల్. శ్రీధర్ రెడ్డి, పలువురు పీడీజీలు, ఏజీలు మరియు డిస్ట్రిక్ట్ 3160కు చెందిన రొటేరియన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు వారు గర్వపడేలా అమెరికా మేరీల్యాండ్లో చరిత్ర సృష్టించిన 'రియాక్ట్ ఎయిర్ అంబులెన్స్': ప్రముఖుల నుంచి ప్రశంసలు

**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 02:**-తెలుగు రాష్ట్రాలకే అంకితమైన మొట్టమొదటి ఎయిర్ అంబులెన్స్ సేవ 'రియాక్ట్'.. అమెరికా నేలపై జోరు చూపిస్తోంది. అమెరికా తెలుగు సంఘం (ఏటీఏ) 19వ వార్షిక మహాసభలు జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు మూడు రోజులపాటు జరుగుతున్న విషయం తెలిసిందే, మేరీల్యాండ్లో ఘనంగా జరుగుతున్న వేళ, ఈ అత్యాధునిక వైద్య సేవ ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపం.. భారీ ఆకర్షణగా మారింది. హాజరైన వేలాది తెలుగు ప్రజలు, స్థానిక ప్రముఖులు ఈ వినూత్న సేవను చూసి ఆశ్చర్యపోయారు,ఈ ప్రత్యేక వేదికను పలువురు సీనియర్ నేతలు, వైద్య నిపుణులు, సినీ ప్రముఖులు పర్యటించి..'రియాక్ట్' సేవలను మనస్ఫూర్తిగా కొనియాడారు. అమెరికా నుంచి తెలుగు రాష్ట్రాలకు, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు 24×7 అందుబాటులో ఉండే ఈ సర్వీసు పనితీరు గురించి ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా మండల కేంద్రమైన చెన్నూరు చెందిన తప్పెట డాక్టర్ నీల్ రోహిత్ రెడ్డి సజీవ ప్రదర్శన (లైవ్ డెమో) ద్వారా వివరించారు. డాక్టర్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.."ఒక్క క్షణం ఆలస్యమైనా ప్రాణాలకు సమానం. మా లక్ష్యం ఆ అమూల్యమైన క్షణాలను కాపాడటమే" అంటూ సభికులను సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తారు.సంస్థ అంతర్జాతీయ







ప్రతినిధులు యన్నంరెడ్డి వినీలారెడ్డి, ఉత్తర అమెరికా ప్రధాన కార్యదర్శి సుకుమార్ రెడ్డి ఈ ఎయిర్ అంబులెన్స్ ఏ విధంగా ప్రాణాలను గగనమార్గంలో రక్షిస్తుందో, అందులోని అత్యాధునిక టెక్నాలజీ, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ( ఐసీయూ) ఏర్పాట్లను వివరంగా వెల్లడించారు. తెలుగు ప్రజలు మాత్రమే కాదు, అక్కడి స్థానిక అమెరికన్ ప్రతినిధులు కూడా ఈ వ్యవస్థ పట్ల అద్భుతమైన ఆసక్తిని ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ శతావధాని, సాహిత్యవేత్త నరాల రామారెడ్డి .రియాక్ట్ సేవలను అత్యంత అద్భుతమైన ఉపమానంతో కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. "రోగికి సమయమే అమృతం. ఈ సంస్థ ఆ అమృతాన్ని అందించే దివ్యౌషధం" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. దీంతో ఆ వేదిక మరింత గమనార్హమైంది.అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వారి ఔన్నత్యాన్ని చాటుతూ, రియాక్ట్ ఎయిర్ అంబులెన్స్ ప్రాణాధారమైన అవసరంలో భరోసానిచ్చే 'గగన సైన్యం'గా అవతరిస్తోంది. ఈ ప్రత్యేక కార్యక్రమం ఏటీఏ మహాసభల్లోనే కాక, తెలుగు సోషల్ మీడియా వేదికలనూ హల్చల్ చేస్తోంది. ఇక ముందు మన తెలుగు వారి ఆరోగ్య రక్షణ కోసం ఇది ఎంతో కీలకమైన మైలురాయి అని చెప్పాలి!కుమారి ఆలయ ,కుమారి ఆమని అసోసియేట్ డైరెక్టర్లు మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ రియాక్ట్ ఎయిర్ అంబులెన్స్ అమెరికా సంయుక్త రాష్ట్రాలు ,డావయెన్నంరెడ్డి లావణ్యరెడి ఆపరేషన్స్ చైర్మన్ రియాక్ట్ ఎయిర్ అంబులెన్స్ విదేశీ ప్రతినిధులకు సంస్థ ఆశయాలను వివరించారు,

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనం: అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి మన జన ప్రగతి ఆగస్టు 02:–** శేరిలింగంపల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో బోనాల పండుగ ప్రారంభమైంది. గోపి నగర్ లోని చింతకింద రవీందర్ గౌడ్, గచ్చిబౌలి లోని సందీప్ రెడ్డి ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాలకు హాజరైన, రాష్ట్రంలో మంచి వాతావరణం, వర్షాలు, కాలం కాలవని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, సకల జనులు సుఖశాంతులతోఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన అన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి:ఎస్సై హారిక



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 02:–**యువత డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సిద్ధవటం ఎస్సై హారిక సూచించారు. ఆదివారం సిద్ధవటం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మత్తు పదార్థాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత దేశాభివృద్ధికి తోడ్పడే దిశగా మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వేంపల్లెలో పారిశుద్ధ్య పనులను మెరుగు పరుస్తాం



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 02:–**వేంపల్లి మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య పనులను మెరుగు పరుస్తామని డిప్యూటీ ఎంపీడీవో కాలింగిరి రమణయ్య అన్నారు.వేంపల్లి శ్రీరామ్ నగర్ కాలనీ లోని యానాది కాలనీ,ఇతర ప్రాంతాల్లో ఆదివారం మురుగు కాలువల్లో పూడికతీత ఇతర పనులను పారిశుద్ధ్య సిబ్బందితో చేయించారు. ఆయా వీధుల్లో చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు.ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని, స్థానికులు ఇటీవల పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో సెలవు రోజైనా ఆదివారం కూడా పారిశుద్ధ్య పనులను చేయించారు. కార్యక్రమంలో తెదేపా మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చింపిరి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యస్నానం కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన భక్తుడు

**మహాదేవపూర్ మన జనప్రగతి ఆగస్టు 02:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం గోదావరి నదిలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. హనుమకొండకు చెందిన బొబ్బల శ్రీనివాస్ రెడ్డి (52) స్నానానికి నదిలో దిగగా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు, గజ ఈతగాళ్లు గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## పులివెందులలో చీటీలు,వడ్డీల పేరుతో రూ.6 కోట్లకు పైగా టోకరా

**● నిందితులను వదిలిపెట్టం,బాధితులకు పూర్తి న్యాయం చేస్తాం: పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్**






**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 02:** పులివెందుల పట్టణంలో చీటీలు మరియు వడ్డీ వ్యాపారం పేరుతో జరిగిన ఘరానా మోసంలో బాధితులకు పోలీసు శాఖ తరపున పూర్తి అండగా నిలుస్తామని అర్బన్ సీఐ శ్రీరామ్ స్పష్టం చేశారు. నిందితులు ఎక్కడున్నా అదుపులోకి తీసుకుని,బాధితులకు న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో నివాసం ఉంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు శివకాశీరెడ్డి,ఆయన భార్య సావిత్రమ్మ కలిసి గత కొంతకాలంగా చీటీలు,వడ్డీ వ్యాపారం నిర్వహించారు.స్థానికుల నుంచి పెద్ద ఎత్తున నగదు సేకరించిన ఈ దంపతులు,కొద్ది రోజుల క్రితం ఇళ్లకు తాళాలు వేసి పరారయ్యారు. సుమారు 63 మంది బాధితుల నుంచి రూ.6 కోట్ల 31 లక్షలకు పైగా వసూలు చేసి బాధితులు నిలదీసేసరికి అమెరికాలో ఉన్న తమ కుమారులకు ఆ సొమ్మును చేరవేసి ఐపీ (దివాలా) పిటిషన్ నోటీసులు పంపించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయం చేయాలని కోరుతూ బాధితులు పులివెందుల డీఎస్పీ మురళి నాయక్,సీఐ శ్రీరామ్‌లను కలిసి శనివారం ఫిర్యాదు చేయగా అధికారులు వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు.డీఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో 63 మంది బాధితుల నుంచి వారి వ్యక్తిగత వివరాలు,చెల్లించిన నగదు తాలూకు రసీదులు మరియు ఆధారాలను పోలీసులు సేకరించారు.ఈ సందర్భంగా అర్బన్ సీఐ శ్రీరామ్ మీడియాతో మాట్లాడుతూ నిందితులు శివకాశీరెడ్డి దంపతులు ఎక్కువ వడ్డీలు,లాభాలు ఆశ చూపి అమాయక ప్రజల నుంచి భారీగా డబ్బు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారని తెలిపారు.బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై ఇప్పటికే కేసు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ కేసను మరింత వేగవంతం చేసి నిందితులు ఎక్కడున్నా పట్టుకుంటామని హెచ్చరించారు.అక్రమ మార్గాల ద్వారా నగదు విదేశాలకు తరలినట్లు రుజువైతే,వారి కుమారులను సైతం వెనక్కి రప్పించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

## బండికనుమ ప్రధాన మలుపు వద్ద ప్రమాద ఘంటికలు

**- రహదారి మరమ్మతులకు వాహనదారుల విజ్ఞప్తి**



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 02:–** సిద్ధవటం మండలంలోని మాచుపల్లికడప రహదారిపై బండికనుమ ప్రధాన మలుపు వద్ద తారు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో ప్రమాదాల ముప్పు నెలకొంది. ఈ మలుపు వద్ద క్షణిక అజాగ్రత్త కూడా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కేంద్రం కడపకు అతి తక్కువ దూరంలో చేరుకునే మార్గం కావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు కూడా ఈ రహదారినే అధికంగా వినియోగిస్తున్నాయి. దీంతో వెంటనే దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టి, అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. అప్పటి వరకు వాహనదారులు బండికనుమ మలుపు వద్ద అత్యంత అప్రమత్తంగా, నెమ్మదిగా ప్రయాణించాలని సూచిస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**సోమవారం కలెక్టరేట్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లోనూ కార్యక్రమం: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి మన జనప్రగతి ఆగస్టు 02:–**జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 03వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తిరుపతి కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారన్నారు.అర్జీదారులు తమ పూర్తి వివరాలతో పాటు సమస్యకు సంబంధించిన పత్రాలను జత చేసి అర్జీలు సమర్పించాలని సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోతే, వాటికి సంబంధించిన రసీదు లేదా స్లిప్పును వెంట తీసుకురావాలని తెలిపారు. పునరావృత అర్జీలు సమర్పించే వారు తప్పనిసరిగా పాత రసీదును జత చేయాలన్నారు.అర్జీల పరిష్కారానికి సంబంధించిన సమాచారం అర్జీదారుల మొబైల్ ఫోన్‌కు సందేశం రూపంలో అందుతుందని, ఫోన్‌కు వచ్చే సందేశాలను పరిశీలించుకోవాలని సూచించారు. నోటీసులు, ఉత్తర్వుల వివరాలను వాట్సాప్ ద్వారా పంపడంతో పాటు, సంబంధిత ఉత్తర్వులను నమోదు తపాలా ద్వారా అర్జీదారులు ఇచ్చిన చిరునామాకు పంపిస్తున్నట్లు తెలిపారు.అర్జీలు సమర్పించే సమయంలో పేరు, మొబైల్ నంబర్, చిరునామా, సమస్య వివరాలను స్పష్టంగా, సరైన విధంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే సమర్పించిన అర్జీలు పరిష్కారం కాకపోయినా లేదా ఫిర్యాదుల పురోగతి వివరాలు తెలుసుకోవాలన్నా 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు.ప్రజలు తమ అర్జీలను మీకోసం డాట్ ఏపీ డాట్ జీఓవీ డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లిలో ఘనంగా 'ఇంటి ఇంటికి తెలుగుదేశం' కార్యక్రమం

**● కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన టిడిపి నాయకులు**



**సిద్దవటం మన జనప్రగతి ఆగస్టు 02:–**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్‌బాబు ఆదేశాల మేరకు సిద్దవటం మండలం పెద్దపల్లి పంచాయతీ గాంధీనగర్, భాకరాపేట సర్కిల్‌లో ఆదివారం 'ఇంటి ఇంటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు నాయకత్వంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పుత్తా రామచంద్రయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వమే కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, షైక్ సత్తర్ బాషా, పుత్తా ఎల్లయ్య, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, లీలాకృష్ణయ్య, జాజల బాబు, పుత్తా గణపతి, పుత్తా చలపతి, పుత్తా కిశోర్ రాయల్, సామల చెంగయ్య, నాగమునయ్య, మండల తెలుగు యువ అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, పుత్తా శివానంద, జానపాటి సుబ్బారాయుడు తదితర టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రెడిట్ చోరీ యత్నం చేస్తున్న చంద్రబాబు,లోకేష్: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 02:–** రాష్ట్రంలో అభివృద్ధి పనుల విషయంలో క్రెడిట్ చోరీ యత్నం జరుగుతోందని, దీనిని ప్రజలు గమనించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రామేశ్వరం ప్రాంతంలోని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనుల్లో సుమారు 80 శాతం నిర్మాణం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందని, మిగిలిన 20 శాతం మాత్రమే ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేసిందని ఆయన పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు కడప స్టీల్ ప్లాంట్, గ్రీన్‌కో ప్రాజెక్టు, గూగుల్ డేటా సెంటర్ వంటి కీలక పెట్టుబడులను కూడా జగన్ ప్రభుత్వమే రాష్ట్రానికి తీసుకొచ్చిందని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో చంద్రబాబు నాయుడు కేవలం శిలాఫలకం ఆవిష్కరించారని, వాస్తవంగా పరిపాలనా అనుమతులు, భూసేకరణ, రైతులకు పరిహారం, పునరావాసం వంటి కీలక ప్రక్రియలు వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగాయని తెలిపారు. మొదట సుమారు 5,800 ఎకరాల్లో విమానాశ్రయం నిర్మాణం ప్రతిపాదించగా, జగన్ ప్రభుత్వం దానిని సుమారు 2,800 ఎకరాలకు పరిమితం చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లిందని అన్నారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధులే వినియోగించబడ్డాయని చెప్పారు.రాష్ట్రంలో జరుగుతున్న క్రెడిట్ చోరీ ప్రయత్నాలపై ప్రజలు నిజానిజాలు తెలుసుకోవాలని రాచమల్లు కోరారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై స్పందిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీని విద్యార్థులు దూషించారని విమర్శించడం కంటే, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అంశంలో విద్యార్థుల తరపున నిలబడి మాట్లాడి ఉంటే స్వాగతించేవారమని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు మోదీ భజనను బహిరంగ సభల్లో కాకుండా నాలుగు గోడల మధ్య చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్యే వీరుపాక్షి అరెస్ట్‌పై వైఎస్సార్‌సీపీ నేతల రాస్తారోకో..

**అర్ధరాత్రి ఇంటి తలుపులు పగులగొట్టి అరెస్ట్ చేశారంటూ ఆరోపణలు**

**ఎమ్మెల్యే కుమారుడు చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**కర్నూల్/చిప్పగిరి మన జనప్రగతి ఆగస్టు 02:–**కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గిరి ఇంటిపై టీడీపీ నాయకుడు నాగరాజు అనుచరులు దాడికి పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే వీరుపాక్షి బాధితుడు గిరిని పరామర్శించేందుకు గ్రామానికి వెళ్లారు.ఈ సందర్భంగా టీడీపీకి చెందిన కొందరు వ్యక్తులు రాళ్లు రువ్వడంతో ఎమ్మెల్యే వీరుపాక్షి సోదరుడు శ్రీరాముడు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. రాళ్లు రువ్వి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా, ఘటనకు ఎమ్మెల్యే వీరుపాక్షినే బాధ్యుడిగా చూపిస్తూ పోలీసులు వ్యవహరించారని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు.ఎమ్మెల్యే వీరుపాక్షి ఇంటికి అర్ధరాత్రి సుమారు 2.45 గంటలకు వెళ్లిన పోలీసులు తలుపులు పగులగొట్టి ఆయనను అరెస్ట్ చేశారని ఆరోపించారు. అరెస్ట్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే కుమారుడు చంద్రశేఖర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే అరెస్ట్‌ను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీవై రామయ్య, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగ్రాట్స్ శ్రీదేవి, బుట్టా రేణుక, శశికళ రామచంద్రారెడ్డి, బూసినేని వెంకటేష్, దేవనకొండ జెడ్పీటీసీ కిట్టు, పల్లెదొడ్డి చంద్ర, కూకటికొండ బద్రి, యువ నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే వీరుపాక్షిని వెంటనే విడుదల చేయాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

# క్రీడల్లో రాణించి జాతీయ జట్టుకు చేరాలి

**- క్రీడాకారిణులకు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం పిలుపు**




**వాల్మీకిపురం మన జనప్రగతి ఆగస్టు 02:**-క్రీడాకారిణులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. క్రీడలతో పాటు చదువుపై కూడా సమాన దృష్టి సారిస్తే ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవచ్చని సూచించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వాల్మీకిపురంలోని సీడీసీఏజీవీఎస్సీఎస్ మైదానంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ అండర్23 మహిళల వన్డే క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణులను పరిచయం చేసుకుని వారితో ముచ్చటించారు. క్రీడల్లో నిరంతరం శ్రమించి ప్రతిభను మెరుగుపరుచుకోవాలని, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు జాతీయ జట్టుకు ఎంపికయ్యే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి, సీడీసీఏ ఉపాధ్యక్షుడు జి. శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన పలువురు క్రీడాకారులు క్రీడా కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. క్రీడాకారిణులను జిల్లా విద్యాశాఖ అధికారికి పరిచయం చేసి, వారి ప్రతిభతో పాటు టోర్నమెంట్ నిర్వహణ వివరాలను వివరించారు. జాతీయ స్థాయి సదుపాయాలతో కూడిన క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకురావడంలో కృషి చేసిన జి. శ్రీధర్ కుమార్, సునీల్ కుమార్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే చిత్తూరు జిల్లా హెడ్ కోచ్ సునీల్ కుమార్ పర్యవేక్షణలో టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న తీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి టి. గంగాధరం, సీడీసీఏ కార్యదర్శి సతీష్ యాదవ్, అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు హర్ష, కిషోర్ కుమార్, గోపి, భాస్కర్ రెడ్డి, మనోజ్, పీడీలు మౌళి, నాగరాజు, నరేష్, మురళి, పవన్, గ్రౌండ్ ఇన్‌చార్జ్ భరత్ కుమార్, జీవీఎస్సీఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఏపీఎస్ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడిగా ఇడగొట్టి ప్రభు ఏకగ్రీవ ఎన్నిక**

**ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు సమగ్ర చట్టం తీసుకురావాలి**



**కడప మన జనప్రగతి ఆగస్టు 02:**-ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ (ఏపీఎస్ జేఏసీ) కడప జిల్లా నూతన కమిటీని ఆదివారం కడప ప్రెస్‌క్లబ్‌లో ప్రకటించారు. ఏపీఎస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డి.వి.కృష్ణ యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఇడగొట్టి ప్రభు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వెంకట సురేష్, వెంకట అరవింద్ ఎన్నిక కాగా, కార్యదర్శులుగా నితీష్, పవన్ కుమార్ రెడ్డి, గురునాథ్ యాదవ్, ప్రభు, నవీన్, అరవింద్, నాజీబ్ ఖాన్, అబ్రార్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎస్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వి. ఉత్తన్న, జిల్లా అధ్యక్షుడు ఇడగొట్టి ప్రభు మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫాంల విక్రయాల పేరుతో తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. తమిళనాడు తరహాలో ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థి సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధుల ప్రవేశంపై విధించిన ఆంక్షలను వెంటనే తొలగించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం2009 ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లకు తల్లిదండ్రుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయరాదని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, పాఠశాలల ఫీజు వివరాలు, బోధనా సిబ్బంది వివరాలను తప్పనిసరిగా నోటీసు బోర్డుల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలని ఏపీఎస్ జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఏపీ.యస్.ఆర్టీసి ప్రైవేటీకరణ అడ్డుకుందాం

**- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 02:**-ఏపీయస్ఆర్టీసి ఆస్తులను పినాకిల్ కంపెనీకి కట్టబెడుతున్నదని కూటమి ప్రభుత్వం వేగంగా ప్రైవేటీకరణ చేయడానికి పూనుకున్నదని ప్రతి ఒక్కరూ అడ్డుకుని ప్రజా రవాణా వ్యవస్థ ను కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. ఆదివారం ఆర్టీసీ ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో డిపో దగ్గర సంతకాలసేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు మాట్లాడుతూఆర్టీసీ లో రిక్రూట్ మెంట్ ఆపేసి డ్రైవర్ల పై పని భారం మోపుతున్నదని, ఆర్టీసీ ని రక్షించు కుంటే ప్రజలకుపయోగం అన్నారు. ప్రైవేట్ కంపెని ల ద్వారా బస్ లు కొనడం సరైనది కాదన్నారు. విద్యుత్ బస్ లు తీసుకొస్తామని చెప్పి గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ పేరుతో మొత్తం రూట్లను ప్రైవేట్ పినాకిల్ కంపెనీ కి కూటమి ప్రభుత్వం అప్పగిస్తున్నదని దీని వలన బస్ కొనేది నడిపేది ప్రైవేట్ కంపెనీ మాత్రమే. నిజానిప్రభుత్వం కిలోమీటర్ కి చెల్లిస్తుంది లాభం కంపెనీ కి భారాలు ప్రజలపై వేస్తున్నదని తెలిపారు. మొదట దశ లో 1000 విద్యుత్ బస్ లు అని చెప్పి తర్వాత మొత్తం ఆర్టీసీ ని నిర్వీర్యం చేసే కుట్ర తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటికరణ విధానాలు గుడ్డిగా అమలు చేసి ప్రైవేట్ పేరుతో టిక్కెట్ లు ధరలు పెంచడం రాయితీలు రద్దు చేయడం తో బాటు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు ఉన్నదని ప్రజల పై భారాలు వేసి కార్పొరేట్లకు కట్టేబట్టే ప్రయత్నాన్ని ఐక్యఉద్యమాలతో అడ్డుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కోశాధికారి భాగ్యలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు మాధవయ్య , మస్తాన్ తదితరులు పాల్గొన్నారులి

# సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 02:**- ప్రొద్దుటూరు మండలంలోని యానాది కాలనీ వద్ద ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం-2ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారు బయట ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్నందున విద్యపై పూర్తిగా దృష్టి సారించాలని సూచించారు. హాస్టల్‌లో అందిస్తున్న భోజనం నాణ్యత, వసతి సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించి, కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. హాస్టల్‌లో అసంపూర్తిగా ఉన్న కొన్ని గదులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చింతామణితో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆహార నాణ్యత లేదా హాస్టల్ సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం జరిగితే, ఫిర్యాదులు వచ్చినా ఉపేక్షించబోమని హాస్టల్ వార్డెన్‌ను హెచ్చరించారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ విమర్శలు





**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 02:**-రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోకుండా, బాధితుల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడటం దారుణమని ఆమె అన్నారు. చిప్పగిరి మండలం సంగాల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గిరిపై నేమకల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడి చేసినట్లు సమాచారం అందడంతో ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి స్పందించి, పార్టీ నాయకులతో కలిసి నేమకల్లు గ్రామానికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే వీరుపాక్షి చిప్పగిరి పోలీస్ స్టేషన్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టారు. బాధితుల తరఫున ప్రశ్నించిన ఎమ్మెల్యేను పోలీసులు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని కంగాటి శ్రీదేవమ్మ పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు దాడులు చేస్తే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం, బాధితుల తరఫున ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని ఆమె ప్రశ్నించారు. ప్రజలపై, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతుంటే ఇకపై చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేయాలని ప్రయత్నిస్తే మరింత బలంగా ప్రజా పోరాటం చేస్తామని హెచ్చరించారు. రెడ్‌బుక్ పేరుతో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడం, అక్రమ కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడటం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీరుపాక్షి అరెస్టును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్సీలు మధుసూదన్, ఇసాక్ భాషా, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మాజీ మేయర్ బీవై రామయ్య, మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రదీప్ రెడ్డి, ఎమ్మిగనూరు నాయకుడు రాజీవ్ రెడ్డి తదితరులు ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే వీరుపాక్షిని వెంటనే విడుదల చేయాలని, బాధితుడిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పింగళి వెంకయ్య త్యాగం,దేశభక్తి అమూల్యం

**త్రివర్ణ పతాక రూపశిల్పి ఆశయాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం**

**సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉక్కిసుల గోపాల్**





**ఉరవకొండ మన జనప్రగతి ఆగస్టు 02:**-భారత జాతీయ పతాక రూపశిల్పి, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలను స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉక్కిసుల గోపాల్ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉక్కిసుల గోపాల్ మాట్లాడుతూ, కోట్లాది భారతీయులను ఐక్యతతో ముందుకు నడిపిస్తున్న త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగు నేలపై జన్మించడం ప్రతి తెలుగువారికి గర్వకారణమన్నారు. దేశానికి ప్రత్యేక జెండా ఉండాలనే సంకల్పంతో ఆయన ప్రపంచంలోని పలు దేశాల జెండాలను అధ్యయనం చేసి, సుదీర్ఘ పరిశోధన, నిరంతర శ్రమతో త్రివర్ణ పతాక రూపకల్పనకు కృషి చేశారని కొనియాడారు. పింగళి వెంకయ్య నిస్వార్థ సేవలు, త్యాగాలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. జాతీయ పతాక గౌరవాన్ని కాపాడటం ప్రతి భారత పౌరుడి ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో 7, 8, 9వ తరగతుల విద్యార్థినులు జాతీయ పతాక ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేశభక్తి నినాదాలు చేశారు. "త్రివర్ణ పతాకానికి రూపమిచ్చి భారతావనికి తలమానికమైన ధీశాలి పింగళి వెంకయ్య" అంటూ విద్యార్థినులు చేసిన నినాదాలు పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి వాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంజులవాణి, గణిత ఉపాధ్యాయురాళ్లు సంతోషి కుమారి, రమాదేవి, హౌస్ సర్జన్ సంధ్య, స్వచ్ఛభారత్ మండల సమన్వయకర్త ఎం. జయప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలలో వర్షం కోసం మహిళల పూజలు



**లింగాల మన జనప్రగతి ఆగస్టు 02:**-మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరుణ దేవుని కరుణ కోసం మహిళలు పెద్ద ఎత్తున ఆదివారం బోనాలు ఎత్తి పలు గ్రామదేవతలకు ప్రసాదాలు సమర్పించారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించి రెండు నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు పదును వర్షం కురవకపోవడంతో కర్షకుల తో పాటు ప్రజలు సాగు, త్రాగు నీటి కోసం మండల పరిధిలోని గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో మండల పరిధిలోని రామట్లపల్లి ,గుణకణపల్లి తో పాటు పలు గ్రామాల్లో గ్రామ దేవతలుగా వెలసిన పోలేరమ్మ, అంకాలమ్మ, పెద్దమ్మ దేవతలకు ఆదివారం ఆయా గ్రామాల్లోని మహిళలు తమ గృహాలలో స్వతహాగా తయారుచేసిన బోనంను మేళతాళాలు, డబ్బులతో తరలి వెళ్లి గ్రామదేవతలకు బోనం సమర్పించి వర్షాలు బాగా కురవాలని 101 బిందెల నీటితో అభిషేకాలు కూడా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లోని మహిళలు మత సామరస్యానికి ప్రతీకగా కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కడప తాగునీటి సంక్షోభానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం



**కడప మన జనప్రగతి ఆగస్టు 02:**-కడప నగరంలో నెలకొన్న తాగునీటి కొరతకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను వినియోగించి ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మైలవరం ప్రాజెక్టు నుంచి పెన్నా నదిలోకి నీటిని విడుదల చేసినప్పటికీ, ప్రత్యామ్నాయ నీటి వనరులపై అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించలేదని విమర్శించారు. అమృత్ 2.0 పథకం కింద బ్రహ్మంసాగర్ నుంచి కడపకు ముడి నీటిని అందించే ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలను నీటిని పొదుపు చేయాలని కోరడంతో పాటు, వారికి సరిపడా తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అబ్దుల్ సత్తార్, సిరాజుద్దీన్, దాసరి శ్రీనివాసులు, మామిళ్ల బాబు, చిన్న కుల్లాయప్ప, గంగయ్య, షామీర్ హుస్సేన్, చాన్ బాషా, జాబిర్ అలీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో ఇండియన్ గ్యాస్ సిలిండర్ చోరీ



**రామాపురం మన జనప్రగతి ఆగస్టు 02:**-మండల కేంద్రమైన రామాపురంలో మసీదు వీధి గ్రంథాలయానికి ఎదురుగా నివాసం ఉంటున్న బండపల్లి మధుసూదన్ రెడ్డి ఇంట్లో శనివారం రాత్రి నిద్రిస్తుండగా గుర్తు తెలియని దుండగులు ఇంటి గేటు లోపల నడవ కింద ఉంచిన ఇండియన్ గ్యాస్ ఫుల్ సిలిండర్ను అపహరించుకొని పోయారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు. రామాపురం పోలీసులు వీధిలో ఎవరి పైన అయినా అనుమానం ఉందా అని అడగగా బాధితుడు లేదని చెప్పగా రోడ్డుపైకి ఎక్కిన చోట సీసీ కెమెరాలు ఉన్నాయని అయితే ఎస్ఐ లాగిన్ లో ఉంటాయని ఎస్ఐ బందోబస్తులో వెళ్లారని వచ్చిన తక్షణమే సి సి ఫుటేజ్ ఓపెన్ చేసి చూస్తామని తెలిపారు. దుండగులు గత నెల క్రితం అదే వీధిలో నాలుగు కోళ్లు ఒక సైకిలు 40 పావురాలు ఒక సైకిల్ అపకహరించుకుని వెళ్లడం జరిగింది. నెల క్రితం పోలీసులు సిసి ఫుటేజ్ ఓపెన్ చేసి చూడగా ఇద్దరు వ్యక్తులు స్కూటర్లో వీధిలో నుంచి రోడ్డు పైకి ఎక్కుతూ స్కూటర్ హెడ్లైట్ సీసీ కెమెరాకు ఫోకస్ పడడంతో నిందితులను గుర్తించలేక పోయారు. ఈ వీధిలో తరచూ చిన్న చిన్న దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయని బాధితుడు వాపోయాడు. ఈ చిన్న దొంగతనాలకు కళ్లెం వేయకపోతే పెద్ద దొంగతనాలకు కారణం కావచ్చు అని బాధితుడు అంటున్నాడు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
03- 08 - 2026

## గోవిందవాడలో ఇంటింటికీ తెలుగుదేశం.. ప్రజలతో మమేకమైన టీడీపీ నేతలు



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 02:-**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అదేశాలు మేరకు మండల పరిధిలో గోవిందవాడ గ్రామంలో నిర్వహించిన,ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు [illegible] గౌడ్,మృత్యుంజయ గౌడ్,బైరప్ప సోమప్ప,అర్.కట్టే బస్సి,యూనిట్ ఇన్‌చార్జి మాజీ ఎంపీటీసీ కావలి వేమన్న,చెవుల వన్నూరుస్వామి,సొంటి సోమశేఖర్,కలిసి ప్రతి ఇంటిని సందర్శించి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలను ప్రజలకు వివరించి,వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరుతున్న తీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

## నల్లగుట్టపల్లి గ్రామ పంచాయతీ 51వ బూత్ నందు డోర్ టు డోర్

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి**



**రామాపురం మన జనప్రగతి ఆగస్టు 02:-**రాష్ట్ర మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మౌర్య రెడ్డి సూచనల మేరకు రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామం పాత రామాపురం నందు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి అనంతరం రమేష్ రెడ్డి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు రాష్ట్ర అభివృద్ధి అలాగే రాయచోటి నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పై ప్రతి గడపలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం మరియు అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు.మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వల్ల డబ్బులు మిగులు పెట్టుకొని ఆ డబ్బులు మాకు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు.అనునిత్యం చంద్రబాబు నాయుడు ఒక్కరే మహిళల అభివృద్ధి గురించి మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని ఆలోచిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు,తెలుగు యువత మండల అధ్యక్షుడు కొమ్మెర శ్రీనివాసులు,51 వ బూతు కన్వీనర్ రామస్వామి,52 బూతు కన్వీనర్ సాకే చంద్ర కుమార్,టీడీపీ నాయకుడు పులగలమారివెంకటసుబ్బయ్య, ఉప్పుతోళ్ల శ్రీరాములు,చప్పిడి కృష్ణమూర్తి మీసాల శంకరయ్య,రుక్మిణమ్మ,ప్రతాప్,ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి మన జనప్రగతి ఆగస్టు 02:-** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్ట్ 03 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## నెల్లూరులో ఘనంగా టిడిపి ప్రజల నమ్మకం ప్రచారం

**- హాజరైన డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి**

**నెల్లూరు మన జనప్రగతి ఆగస్టు 02:-** నగరంలోని 4వ డివిజన్ పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రజల నమ్మకం పేరిట నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో అర్బన్ నియోజకవర్గ పరిశీలకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన మంత్రి నారాయణను కలిసి పలు అభివృద్ధి, పార్టీ వ్యవహారాలపై చర్చించారు. అనంతరం ఈ డోర్-టు-డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ వర్తించే తల్లికి వందనం, పెంచిన పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మరియు నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్ ద్వారా డిఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ వంటి విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని ప్రభుత్వం ద్వారా పరిష్కరించే బాధ్యతను టిడిపి తీసుకుంటుందని, స్థానిక మంత్రి నారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న నెల్లూరు సమగ్ర అభివృద్ధిని ఆయన కొనియాడారు.నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, నాగూర్ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, డివిజన్ నాయకులు షఫీ, సుబ్బరత్నమ్మ, తాబీరా, ప్రదీప్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త గొల్ల గోపాల్‌కు ఘన నివాళి

**- టీడీపీ జెండాతో అంతిమ నివాళులు అర్పించిన నాయకులు**



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 02:-**మండల పరిధిలో లింగదహాల్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గొల్ల గోపాల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు,విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ అందరూ కలసి గోపాల్ భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఘన నివాళులు అర్పించారు, అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఈ విషాద సమయంలో పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు,ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున,మండల కన్వీనర్ కురుబ మల్లన్న,సీనియర్ నాయకులు కుమ్మరి మల్లికార్జున,సంగప్ప,నవీన్, హనుమంతు,నాగరాజు, తిప్పేస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే టీడీపీకి శ్రీరామరక్ష

**- వేంపల్లె టిడిపి పట్టణ అధ్యక్షుడు నామ వేమకుమార్**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 02:-**సంక్షేమ పథకాలే టీడీపీ కి శ్రీరామరక్ష అని వేంపల్లి టిడిపి పట్టణ అధ్యక్షుడు నామ వేమకుమార్ అన్నారు. వేంపల్లి దళితవాడలో ఆదివారం సాయంత్రం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా సంక్షేమం..అభివృద్ధికి సోపానం అన్న రీతిలో రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారు. రెండేళ్లలో పేదల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు గురించి తెలియజేప్పందుకే తెదేపా అధిష్టానం ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పులివెందుల నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గంలోని అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా జెండా ఎగిరేస్తామన్నారు. కార్యక్రమంలో వేంపల్లి టీడీపీ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్ ఇనాయతుల్లా,తెదేపా నాయకుడు గిరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం: మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, మన జనప్రగతి ఆగస్టు 02:-** జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య దేశానికి అందించిన సేవలు అమూల్యమని, ఆయన ప్రతి భారతీయుడికి ప్రాతఃస్మరణీయులని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా రాజమహేంద్రవరం మంగళవారపు పేటలోని పీఎం శ్రీ ప్రభుత్వ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన పింగళి వెంకయ్య విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాను చదివిన పాఠశాలలోనే విగ్రహావిష్కరణ చేయడం గర్వకారణమని తెలిపారు.మువ్వన్నెల జెండా దేశ గౌరవానికి ప్రతీక అని, దానిని రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగువారు కావడం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఆయన జీవిత విశేషాలను తెలుసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలి: మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, మన జనప్రగతి ఆగస్టు 02:-** యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగి నలుగురికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.రాజమహేంద్రవరంలో సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ బిజినెస్ మీట్‌సమాఖ్య 2026' సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి, అక్టోబర్ 13 నుంచి 15 వరకు హైదరాబాద్‌లో జరగనున్న బిజినెస్ మీట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.రాష్ట్రంలో వ్యాపార, పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం ఉందని, కొత్తగా పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. పర్యాటక రంగంలో పెట్టుబడిదారులకు నూతన పర్యాటక విధానం ద్వారా పలు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని చెప్పారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను యువత అందిపుచ్చుకుని స్టార్టప్‌లు, పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. తూర్పుగోదావరి జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



## వి.ఆర్.ఏల భవిష్యత్ కార్యాచరణపై మండల సమావేశం



**బొమ్మనహల్ మన జనప్రగతి ఆగస్టు 02:-**గ్రామ రెవెన్యూ సహాయకుల (వి.ఆర్.ఏ)భవిష్యత్ కార్యాచరణపై బొమ్మనహల్ మండలంలో అన్ని గ్రామాల రెవెన్యూ సహాయకులు మండల పరిధిలో కల్లుదేవనహల్లి గ్రామంలో చౌడమ్మ అమ్మవారి దేవాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించుకున్నారు,ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల వి.ఆర్.ఏలు పాల్గొని రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు,తమ సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి సంబంధించి తహశీల్దార్‌కు సోమవారం అర్జీ రూపంలో వినతిపత్రం సమర్పించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు,ముఖ్యంగా గ్రామ రెవెన్యూ సహాయకుల హక్కుల పరిరక్షణ,పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం సభ్యులు పిలుపునిచ్చారు,ఈ సమావేశంలో బొమ్మనహల్ మండలంలో అన్ని గ్రామ రెవెన్యూ సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సులోచనమ్మను పరామర్శించిన తులసి రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 02:-** వేంపల్లి మండలం నందిపల్లి నందీశ్వరాలయం చైర్మన్ ప్రవాస భారతీయుడు, శ్రీకాంత్ రెడ్డి తల్లి నంది పల్లె మాజీ సర్పంచ్ సులోచనమ్మ ను మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ తులసిరెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆమె హైదరాబాదులో తన మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు.ఈ విషయం తెలిసిన తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు సులోచనమ్మ ను పరామర్శించి,ఆవిడ ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.సులోచనమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మారం శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురజాల అక్కమ్మ తల్లి జాతరలో మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, మన జనప్రగతి ఆగస్టు 02:-** రాజమహేంద్రవరం శాటిలైట్ సిటీలో జరుగుతున్న శ్రీ గురజాల అక్కమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రార్థించారు. గ్రామీణ జాతరలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు మంత్రిని ఘనంగా సత్కరించారు.

## నేడు (3వ తేదీ) పీజీఆర్ఎస్ కార్యక్రమం

**కడప మన జనప్రగతి ఆగస్టు 02:** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించనున్నట్లు డీఆర్వో మల్లికార్జునుడు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలతో హాజరై వినతిపత్రాలు సమర్పించాలని కోరారు. అలాగే గతంలో సమర్పించిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని, పాత అర్జీలకు సంబంధించిన రసీదు ఉంటే వెంట తీసుకురావాలని సూచించారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
03- 08 - 2026

# శ్రీ బళ్లారి రాఘవ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**• జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు.**



**కడప మన జనప్రగతి ఆగస్టు 02:-** తెలుగు నాటక రంగ పితామహుడు, మహానటుడు శ్రీ బళ్లారి రాఘవ జయంతి ఉత్సవాలను ఆదివారం కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, శ్రీ బళ్లారి రాఘవ తెలుగు నాటక రంగానికి విశిష్ట సేవలు అందించి, తన అసాధారణ నటనా ప్రతిభతో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. కళారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కళా, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సిఈఓ బి వి ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖాధికారి సురేష్ కుమారు, స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీలో పార్కుల జాతర

**39 లక్షలతో బంగ్లాతోట పార్క్, ఏసీ హాల్ ప్రారంభం**


**ప్రోటోకాల్ పక్కనపెట్టి తోపుదు బండి వద్ద టిఫిన్ చేసిన మంత్రి నారాయణ**

**వైసీపీ నేతలకు మంత్రి నారాయణ మాస్ కౌంటర్**




**నెల్లూరు మన జనప్రగతి ఆగస్టు 02:-** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పార్కుల జాతర ఘనంగా కొనసాగుతోంది..ఇందులో భాగంగా 39 లక్షలతో ఆధునీకరించిన బంగ్లాతోట పార్క్, ఏసీ కమ్యూనిటీ హాల్‌ను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కేక్ కట్ చేసి, పిల్లలతో ఆడుకుంటూ సరదాగా గడిపిన మంత్రికి స్థానికులు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలకగా, ఆయన పర్యటనలో ప్రోటోకాల్ పక్కనపెట్టి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాకుండా, సామాన్యుడిలా తోపుదు బండి వద్ద ఆగి టిఫిన్ చేసి, టీ తాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు పార్కులను నిర్వీర్యం చేస్తే, తమ ప్రభుత్వంలో సిటీలో 47 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టి ఇప్పటికే 40 పార్కులను ప్రారంభించామని, తక్కువ ఖర్చుతో పిల్లల పుట్టినరోజు వేడుకలు చేసుకునేందుకు ఏసీ కమ్యూనిటీ హాల్స్ ఉపయోగపడతాయని, అభివృద్ధి-సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వేగవంతం చేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులపై స్పందిస్తూ 1,000 లోపు ఆస్తిపన్ను కట్టేవారికి ఉచితంగా, 1,000 నుండి 2,000 లోపు ఉన్నవారికి 50% రాయితీతో డ్రైనేజీ కనెక్షన్లు ఇస్తామని, 2,000 మించితే పూర్తి నగదు చెల్లించాలని, ప్రతి ఒక్కరూ కనెక్షన్ తీసుకొని దోమలు లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముంపు ముప్పు తప్పించేందుకు చేపట్టిన కాలువల ఆధునీకరణకు సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి, నగరాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నేతలు ఈర్ష్యతో అసత్య ఆరోపణలు చేస్తూ బురద చల్లుతున్నారని, వాళ్ళు ఎన్ని కుతంత్రాలు చేసినా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి,డివిజన్ నాయకులు కువ్వారపు బాలాజీ,పాకాల పెంచలయ్య,గోవర్ధన్,శ్రీధర్ రావు,బాబూరావు,సురేష్,నాగేశ్వరరావు,సుబ్రహ్మణ్యం,చంద్రమౌళి,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీటెక్ రవి



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 02:-** వేంపల్లిలో ఆదివారం జరిగిన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ వేంపల్లి మండల టీడీపీ సీనియర్ నాయకులు షబ్బీర్ కుమారుడు సోహెల్ వివాహానికి మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, ఆయన సతీమణి పులివెందుల జడ్పిటిసి సభ్యురాలు లతారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ కడప రోడ్డులోని మధు రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వివాహానికి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, మాజీ ఎంపీ తులసి రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి, వేంపల్లి మండల తెదేపా పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తో పాటు వైకాపా కాంగ్రెస్ పార్టీ నేతలు తెదేపా నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వారి నూతన దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండి, ప్రతి అడుగులో విజయాలు సాధించాలని కోరుతూ..నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిడిపి ఇంటింటి కార్యక్రమం ..: కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప మన జనప్రగతి ఆగస్టు 02:-**కడప నగరంలోని 13వ డివిజన్ ఓంశాంతి నగర్ లో నిర్వహించిన ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం డివిజన్ ఇంచార్జి సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు. ఆదివారంఈ సందర్భంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రతను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. పింఛన్లు ప్రతి ఇంటికీ గౌరవప్రదంగా చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించిన శ్రీమతి మాధవి రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి,కుమార్,షేక్ కలీం,సభాపతి, అంకయ్య, వంశీ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సేవలపై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**•జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప మన జనప్రగతి ఆగస్టు 02:-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చున్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback కు చేరుతుందని అన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు మన జనప్రగతి ఆగస్టు 02:-** నగర ప్రజలను అభివృద్ధి పనుల్లో భాగస్వాములను చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం 4వ డివిజన్, శ్రీనివాస నగర్ 3వ వీధిలో శ్రీనివాస నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మంత్రి, నగర కార్పొరేషన్ పరిధిలోని 42 రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పరిధిలోకి ప్రతి నెలా ఒక ప్రత్యేక రోజున శానిటేషన్, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ విభాగాల అధికారుల బృందం నేరుగా వచ్చి స్థానిక సమస్యలను పరిశీలిస్తుందని ప్రకటించడమే కాకుండా, శ్రీనివాస నగర్ పరిధిలోని డ్రైనేజీ పునర్నిర్మాణం..సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..అసోసియేషన్ సెక్రటరీ ఎం. రాజగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎస్. రమణారెడ్డి, కే. కేశవరెడ్డి, మాధవరావు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కమిషన్ నందన్,మేయర్ సుజాత,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,నగర అధ్యక్షుడు మామిడాల మధు, 4వ డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి,రంగనాథస్వామి ఆలయ చైర్మన్ లెక్కల వెంకారెడ్డిలతో పాటు, మునగాల శ్రీనివాసులు రెడ్డి, హబీబ్ మరియు వావిళ్ల బాబు, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ఘనంగా చండీ హోమం: పాల్గొన్న మంత్రి నారాయణ

నెల్లూరు మన జనప్రగతి ఆగస్టు 02:- నెల్లూరు నగరంలోని జగదీశ్ నగర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన మహా రుద్రాభిషేకం, చండీ హోమం, లలితా సహస్రనామ పారాయణంలో రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యాగ స్థలానికి విచ్చేసిన మంత్రికి యాగ నిర్వాహక కమిటీతో పాటు టీడీపీ, జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ ఆధ్యాత్మిక ఘట్టంలో పాల్గొనడం తన పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నానని, వరుసగా 18వ సంవత్సరం ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్న భువనగిరి సుబ్బయ్య స్వామికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏకకాలంలో 1108 మంది మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేయడం అత్యంత అరుదైన ఆధ్యాత్మిక ఘట్టమని, లోక కళ్యాణం మరియు కుటుంబ సౌఖ్యం కోసం చేసే ఈ యాగాలు సమాజంలో సానుకూల శక్తిని, యువతలో నైతిక విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం ప్రపంచానికే ఆదర్శమన్న మంత్రి.. భక్తి ఉన్న చోట శాంతి, ధర్మం ఉన్న చోట అభివృద్ధి ఉంటాయని పేర్కొంటూ, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,స్థానిక టీడీపీ నేతలు సాయిరాం,యశ్వంత్ రెడ్డి,జననసేన నేతలు గుణుకుల కిషోర్,విజయలక్ష్మి,కార్యక్రమ కమిటీ సభ్యులు రవికుమార్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల ఆశయాలకు అండగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 02:-** పులివెందుల మండలంలోని 130,131 బూత్‌ల పరిధిలోని యర్రబల్లి హరిజనవడా లో ఈ రోజు నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ మాజీ టీడీపీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ,గ్రామస్థుల సమస్యలు,అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ మండల అధ్యక్షులు మార్తల జగన్ మోహన్ రెడ్డి,పుష్పగిరి స్కూల్ చైర్మన్ ఓబుళరెడ్డి, ఎర్రబెల్లి సొసైటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి,నాగార్జున,ఈ. కొత్తపల్లి టీడీపీ అధ్యక్షుడు భాషా షరీఫ్,జయరామిరెడ్డి, ఆళ్లిబాబు,హరి, రాజశేఖర్,బీజేపీ శ్రీరాములు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- రౌడీ షీటర్లకు ముద్దనూరు సి.ఐ కౌన్సిలింగ్**



**ముద్దనూరు మన జనప్రగతి ఆగస్టు 02:-**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ముద్దనూరు సి.ఐ నగేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఈ సందర్భంగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా మంచి ప్రవర్తనతో ఉండాలని కఠినంగా హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనరాదని స్పష్టంగా సూచించారు. పోలీసుల హెచ్చరికలను గౌరవిస్తూ మంచి ప్రవర్తన కొనసాగించాలని వారికి తెలియజేశారు.

# పులివెందులలో విజయవంతంగా ముగిసిన వేదా మైండ్స్ వారి వి-మ్యాట్ పరీక్ష



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 02:** వేదా మైండ్స్ లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన వి-మ్యాట్ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఆదివారం స్థానిక పాత సత్రం పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలో మొత్తం 95 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ కో-ఫౌండర్లు డి.చిన్నయ్య మరియు జె.బాలశివ మాట్లాడుతూ విద్యార్థులలో ఆలోచనా శక్తిని,మానసిక స్థైర్యాన్ని పెంచేందుకు వి-మ్యాట్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొని తమ నైపుణ్యాలను చాటుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ వేదా మైండ్స్ లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ వారు ఇటువంటి ప్రతిభా పాఠవ పరీక్షను నిర్వహించడం అభినందనీయమని,ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు.

మనజనప్రగతి
03- 08 - 2026

# ముఖ్యమంత్రి గారూ.! భోగాపురం విమానాశ్రయం సరే..!!

**• ప్రత్యేక హోదా మాటేమిటి.?: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 02:–**భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించడం హర్షనీయం. కానీ అదే సమయంలో ఉత్తరాంధ్రకు సంబంధించి బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ మాటేమిటి..? రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక హోదా మాటేమిటి..? అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆదివారం తులసి రెడ్డి వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ...ఉత్తరాంధ్రకు, ఆ మాటకొస్తే రాష్ట్రానికి అంతర్జాతీయ విమానాశ్రయము కొత్త కాదన్నారు. 1941 లోనే విశాఖపట్నంలో సైనిక విమానాశ్రయం ఏర్పాటు అయిందన్నారు.1954లో కాంగ్రెస్ పాలనలో పౌర కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. 1962 నుండి పూర్తిస్థాయిలో పౌర విమానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.2010లో విశాఖపట్నం విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వచ్చింది. కాబట్టి ఇప్పటికే విశాఖపట్నంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉందని,దీని బదులు ప్రస్తుతం విశాఖ పట్టణానికి 45 కిలోమీటర్ల దూరంలో విజయనగరం జిల్లాలో భోగాపురం వద్ద విమానాశ్రయాన్ని నిర్మించడం జరిగిందన్నారు.విశాఖపట్నం విమానాశ్రయాన్ని రక్షణ శాఖ ఉపయోగించుకుంటుంది.విమానాశ్రయం తోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగేటట్లయితే విశాఖపట్నం విమానాశ్రయం తో ఇప్పటికే అభివృద్ధి జరిగి ఉండాలి కదా!ఆ ప్రాంతంలో విమానాశ్రయం లేనట్టు ఇప్పుడే వచ్చినట్లు ఆడంబరాలు అతిశయోక్తులు చేయడం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు.దుబారా చేయడం, సొమ్ము నిష్ప్రయోజనముగా ఖర్చు చేయడం సప్త వ్యసనాలలో ఒకటి అని మహాభారతంలో విదుర దేవుడు చెప్పాడు.భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా దుబారా స్పష్టంగా కనిపిస్తోంది. వేలాది బస్సులు పెట్టి లక్షల సంఖ్యలో జన సమీకరణ చేయడం, దింసా నృత్యం పేరుతో 13500 మందిని గిరిజన బాలికలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అవసరమా..? అని తులసి రెడ్డి ప్రశ్నించారు. గిరిజన సంప్రదాయబద్ధంగా దింసా నృత్యంతో ప్రధానమంత్రిని ఆహ్వానించడం మంచిదే. కానీ 13500 మందిని సమీకరించడం అవసరమా అని తులసి రెడ్డి ప్రశ్నించారు.భోగాపురం విమానాశ్రయం ప్రారంభ సభ మోడీ పొగడ్తల సభగా మారిపోయిందని,ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ నరేంద్ర మోడీని పొగడడంలో పోటీపడ్డట్టు కనిపించింది. పొగడ్తల డోస్ ఎక్కువైపోయింది.అతి సర్వత్రా వర్జయేత్ అన్న ఆర్యోక్తి గుర్తుకొచ్చింది అని తులసి రెడ్డి అన్నారు.పోనీ ఇంతా చేసి రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా సాధించారా అంటే అదీ లేదు. దీనికి తోడు విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము కేంద్ర ప్రభుత్వము ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాలి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఎప్పుడో ఇచ్చి ఉండేది.కానీ 12 సంవత్సరాలైనా మోడీ ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇవ్వలేదు.ఆ విధంగా ఉత్తరాంధ్రకు,రాయలసీమకు మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు.దీని గురించి ముఖ్యమంత్రిగానీ,ఉప ముఖ్యమంత్రి గానీ పల్లెత్తు మాట మాట్లాడలేదు.ఆ సమస్యనే ప్రస్తావించలేదు.ప్రధానమంత్రి కూడా ప్రస్తావించలేదు.డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల నిజంగా రాష్ట్రానికి ప్రయోజనం కలిగేటట్లయితే వెంటనే రాష్ట్రంలో ప్రత్యేక హోదా అమలు చేయాలని, ఉత్తరాంధ్రకు, రాయలసీమకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయాలని తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# బళ్లారి రాఘవ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**• జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ • మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవకు యువత ముందుకు రావాలి: డిఆర్ఓ వెంకటేశు**



**మదనపల్లె, మన జనప్రగతి ఆగస్టు 02:–** తెలుగు నాటక రంగానికి విశిష్ట సేవలు అందించిన మానవతా కళాప్రపూర్ణుడు బళ్లారి రాఘవ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అన్నారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో యువజన సర్వీసుల శాఖ, స్టెప్ , జిల్లా పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ 146వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డీఆర్ఓ వెంకటేశు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నాటక రంగానికి ఎనలేని సేవలు అందించిన బళ్లారి రాఘవ ఆదర్శప్రాయ వ్యక్తి అని అన్నారు. ఆయన అసలు పేరు తాడిపత్రి రాఘవాచార్యులు అని, 1880లో అనంతపురం జిల్లా తాడిపత్రిలో జన్మించారని తెలిపారు. బాల్యం, విద్యాభ్యాసం బళ్లారిలో సాగిందని, చిన్ననాటి నుంచే కళలపై ఆసక్తి పెంచుకున్నారని చెప్పారు.న్యాయవాదిగా ప్రజాసేవ చేసినందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు "రావు బహదూర్" బిరుదు ప్రదానం చేసిందని పేర్కొన్నారు. 12 ఏళ్ల వయసు నుంచే నాటకాలలో నటిస్తూ, బళ్లారిలో షేక్స్పియర్ క్లబ్‌ను స్థాపించి ఆంగ్ల నాటకాలను ప్రదర్శించారని తెలిపారు.సామాజిక నాటకాలకు ప్రాధాన్యత ఇచ్చి సమాజంలోని అసమానతలు, సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం కల్పించారని, మహిళలను కూడా నాటక రంగంలోకి ప్రోత్సహించారని చెప్పారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, శ్రీలంక తదితర దేశాల్లో నాటక ప్రదర్శనలు ఇచ్చి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు.1936లో సినిమా రంగంలోకి ప్రవేశించి సామాజిక మార్పులకు దోహదపడే చిత్రాల్లో నటించారని తెలిపారు. దళితుల కోసం రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేసి, కులవివక్షను వ్యతిరేకిస్తూ సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని కొనియాడారు. మరుగున పడిన కళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు.డీఆర్ఓ వెంకటేశు మాట్లాడుతూ ఒకప్పుడు సామాజిక చైతన్యం, సంస్కరణలకు నాటకాలు, ముఖ్యంగా వీధి నాటకాలు ప్రభావవంతమైన మాధ్యమంగా నిలిచాయని తెలిపారు. బళ్లారి రాఘవ తన అసాధారణ నటనా ప్రతిభతో తెలుగు నాటక రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని ప్రశంసించారు. నాటక కళను కేవలం వినోద సాధనంగా కాకుండా సామాజిక చైతన్యానికి శక్తివంతమైన సాధనంగా మలిచారని అన్నారు.బళ్లారి రాఘవ మరణించి దశాబ్దాలు గడిచినా ఆయన సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. తెలుగు పాఠ్యాంశాల్లో ఆయన జీవిత చరిత్రకు స్థానం కల్పించడం ద్వారా విద్యార్థులకు ఆయన సేవలు తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు.ంహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయడం ద్వారా క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం అలవడుతాయని, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని బళ్లారి రాఘవతో పాటు మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలని సూచించారు.మహనీయుల త్యాగాలు, సేవలను భావితరాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతులను అధికారికంగా నిర్వహిస్తోందని, యువత వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, యువజన సర్వీసుల శాఖ పర్యవేక్షణ అధికారి వి.వి. నారాయణ, పర్యాటక శాఖ సిబ్బంది చంద్ర, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ బీసీ హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్




**బెంగళూరు,మన జనప్రగతి ఆగస్టు 02:–** బెంగళూరులో నిర్వహించిన 15వ షోటోఖాన్ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్2026లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన జీవీఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ మునీర్ పాషా ఓడరియో కరాటే చీఫ్ రాజశేఖరన్ ట్రోఫీని జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డికి అందజేశారుఈ పోటీలలో అకాడమీ నుంచి 24 మంది విద్యార్థులు కటా, కుమితే విభాగాల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. కటా విభాగంలో 15 బంగారు పతకాలు, 9 రజత పతకాలు, కుమితే విభాగంలో 23 బంగారు పతకాలు, 1 రజత పతకం సాధించారు. మొత్తంగా 38 బంగారు పతకాలు, 10 రజత పతకాలు గెలుచుకుని తెలంగాణ రాష్ట్రానికి, జీవీఆర్ కరాటే అకాడమీకి జాతీయ స్థాయిలో మరోసారి ఘన విజయాన్ని అందించారని అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి తెలిపారు.పాల్గొన్న విద్యార్థుల వివరాలు+21 సంవత్సరాల బ్లాక్ సీనియర్ బాలికల బెల్ట్ కేటగిరీలోజి. అమృత రెడ్డి కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-19 సంవత్సరాల సీనియర్ బాలికల బ్లాక్ బెల్ట్ కేటగిరిలోజి. గన సంతోషిని రెడ్డి కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-17 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ -70 కేజీల బాలికల క్యాటగిరిద్వైత కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-17 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ -60 కేజీల బాలికల కేటగిరిలోఆనగ కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-17 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ -55 కేజీల బాలికలకేటగిరిలోమహిమా విశాల్ పటేల్ కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-16 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -75 కేజీల బాలికలకేటగిరిలోగౌతమి కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-16 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -60 కేజీల బాలికలకేటగిరిలోశ్రీత కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-16 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -30 కేజీల బాలికలకేటగిరిలోఅక్షిణి కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -60 కేజీల బాలికలకేటగిరిలోశివాని కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -35కేజీల బాలికల కేటగిరిలోమౌక్తిక కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-17 సంవత్సరాల కలర్ బెల్ట్ -75 కేజీల బాలికలకేటగిరిలోమకాడియా శ్రేయ కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-16 సంవత్సరాల కలర్ బెల్ట్ -50 కేజీల బాలికలకేటగిరిలోజునైరా కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల కలర్ బెల్ట్ -40 కేజీల బాలికలకేటగిరిలో బొల్లం చిన్మయి ప్రియ కటా: బంగారు పతకం,- కుమితే: బంగారు పతకం-17 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ బాలుర -65 కేటగిరిలోజి. అవిగ్న వెంకట్ రెడ్డి కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-16 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -65 కేజీల బాలురకేటగిరిలోఒలకుంటి జాన్ ప్రీతం కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-16 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -50 కేజీల బాలురకేటగిరిలోలక్ష్మి నరసింహ కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -55 కేజీల బాలురకేటగిరిలో వన్ష్ కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -50 కేజీల బాలురకేటగిరిలోపృథ్వీరాజ్ పింజారా కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -45 కేజీల బాలురకేటగిరిలోరఘురామ్ కటా: రజత పతకం, కుమితే: రజత పతకం-14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -40 కేజీల బాలురకేటగిరిలోలాకాకుల అన్విత్ పటేల్ కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-12 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ -40 కేజీల బాలురకేటగిరిలోభార్గవ్ కటా: రజత పతకం, కుమితే: బంగారు పతకం-16 సంవత్సరాల కలర్ బెల్ట్ -50 కేజీల బాలురకేటగిరిలోఎం. ఆకాశ్ చౌహాన్ కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల కలర్ బెల్ట్ -65 కేజీల బాలురకేటగిరిలోఆరవ్ కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకం-14 సంవత్సరాల కలర్ బెల్ట్ -40 కేజీల బాలురకేటగిరిలో సహర్ష్ కటా: బంగారు పతకం, కుమితే: బంగారు పతకంజాతీయ స్థాయిలో తెలంగాణకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన అన్ని క్రీడాకారులను అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి, కోచ్‌లు మరియు తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించి తెలంగాణకు, దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఓరుగల్లులో స్వరాభిషేకం...

**- కళా సేవ రత్న అవార్డుతో ఈగ మల్లేశంకు సన్మానం**



**హన్మకొండ మన జనప్రగతి ఆగష్టు 02:**ఓరుగల్లులో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వరాభిషేకం కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు ఈగ మల్లేశం ను కళాసేవ రత్న అవార్డుతో సన్మానించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులను ఈ కార్యక్రమంలో ఆహ్వానించి గాన కచేరి నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన స్వరాభిషేకం కార్యక్రమంలో సినిమా పాటలు పాడి కళాకారులు ప్రేక్షకులు మంత్రముగ్ధుల్ని చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుల ఆధ్వర్యంలో కళా సేవ రత్న అవార్డు గ్రహీత ఈగ మల్లేశం దంపతులను గజమాల తో సన్మానించి వారి సేవలు కొనియాడారు.అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ...ఈ స్వరాభిషేక కార్యక్రమం మొదటగా మద్రాస్ లో దివంగత బాలసుబ్రహ్మణ్యం నిర్వహించినప్పుడు తనను ఎంపిక చేయడం జరిగిందని,కానీ తాను అంత దూరం వెళ్లి అవార్డు తీసుకునే పరిస్థితిలో లేకపోవడం వల్ల ఓరుగల్లు కళాకారులు ఆ అవార్డును ఎలాగైనా వరంగల్లో నిర్వహించి మా కళాకారుని సన్మానించుకుంటామన్నారని,వారి కోరిక మేరకు ఇవాళ నాకు ఈ సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.తన కుటుంబ కళాకారులకు చెందింది అని,కలల కోసం అహర్నిశలు కృషి చేస్తానని,మొదటిసారిగా తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం కళాకారులను ఏకం చేసి,కేడీసీ గ్రౌండ్లో కళాకారుల ధూంధాం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ...ఓరుగల్లు కలలకు నిలయమని,ప్రముఖ సారంగపాణి,శంకర్ లను ఈ సందర్భంగా గుర్తు చేశారు.స్వరాభిషేక కార్యక్రమంలో దివంగత బాలసుబ్రమణ్యం ను వరంగల్ ఎన్ఐటిలో సన్మానించిన సంఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు.తను అనునిత్యం కళాకారుల శ్రేయస్సు కోసమే కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత,ఏసీబీ జితేందర్ రెడ్డి,అడుప రవీందర్ తదితరులు జ్యోతి ప్రజలు చేసి కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ స్వరాభిషేకం కార్యక్రమంలో సుమారు 200 పాటలను పాడి కళాకారులు ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో జనగాం రాము,పులి గణేష్,చంద్రశేఖర్,హంసలేక మధుసూదన్,జిబి కల్చర్ ఆర్ట్స్ జడల శివ,తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**• టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి జె డబ్ల్యూ విజయ్ కుమార్**

**• ఇందిరా నగర్ లో డోర్ టు డోర్ తెలుగుదేశం పార్టీ**

**తిరుపతి, మన జనప్రగతి ఆగష్టు 02:–** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని టిడిపి తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు జెడబ్ల్యు విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం 24వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లో డోర్ టు డోర్ తెలుగుదేశం కార్యక్రమం జే డబ్ల్యు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. 24వ డివిజన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే మూడేళ్ల కాలంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ రాష్ట్రముగా అభివృద్ధి చెందబోతోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో యువ నాయకులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముందుకు నడుస్తుందని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని, ఇప్పటికే మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 95 శాతానికి పైగా పథకాలను అమలు చేసిన ఘనత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దేనని జే డబ్ల్యు విజయ్ కుమార్ తెలిపారు. 2029 లో కూడా తెలుగుదేశం నేతృత్వంలోని బిజెపి జనసేన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 24 డివిజన్ టిడిపి నేతలు మల్లెపూల సుబ్రహ్మణ్యం, చంద్రబాబు, దిలీప్ కుమార్ ఏ గంగాధర్ ధనలక్ష్మి కేకే చెల్లప్ప జి అరుణ్ జలకం రాజేష్, బద్రి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174